| హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 2 అధ్యాయము | | Hebrews 2 |
|---|---|---|
| కావున మనము వినిన సంగతులను విడిచిపెట్టి కొట్టుకొని పోకుండునట్లు వాటియందు మరి విశేష జాగ్రత్త కలిగి యుండవలెను. | 1 | Therefore we ought to give the more earnest heed to the things which we have heard, lest at any time we should let them slip. |
| ఎందుకనగా, దేవదూతల ద్వారా పలుకబడిన వాక్యము స్థిరపరచబడినందున, ప్రతి అతిక్రమమును అవిధేయతయు న్యాయమైన ప్రతిఫలము పొందియుండగా, | 2 | For if the word spoken by angels was stedfast, and every transgression and disobedience received a just recompence of reward; |
| ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసినయెడల ఏలాగు తప్పించుకొందుము? అట్టి రక్షణ ప్రభువు బోధించుటచేత ఆరంభమై, దేవుడు తన చిత్తానుసారముగా | 3 | How shall we **escape**, if we neglect so great salvation; which at the first began to be spoken by the Lord, and was confirmed unto us by them that heard him; Deut 4:26, Matt 21:41, Luke 21:24 |
| సూచకక్రియల చేతను, మహత్కార్యములచేతను, నానా విధములైన అద్భుతముల చేతను, వివిధములైన పరిశుద్ధాత్మ వరములను అనుగ్రహించుట చేతను, వారితోకూడ సాక్ష్యమిచ్చుచుండగా వినినవారిచేత మనకు దృఢపరచబడెను. | 4 | God also bearing them witness, both with signs and wonders, and with **divers** miracles, and **gifts** of the Holy Ghost, according to his own **will**? 1st Cor 12:4 John 3:8, 1st Cor 12:11 |
| మనము మాటలాడుచున్న ఆ రాబోవు లోకమును ఆయన దూతలకు లోపరచ లేదు. | 5 | For unto the angels hath he not put in subjection the **world** to come, whereof we speak. |
| అయితే ఒకడు ఒకచోట ఈలాగున దృఢముగా సాక్ష్యమిచ్చు చున్నాడు - నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు? నీవు నరపుత్రుని దర్శించుటకు వాడే పాటివాడు? | 6 | But one in a certain place testified, saying, What is man, that thou art mindful of him? or the son of man that thou visitest him? Psa 8:4 |
| నీవు దేవదూతల కంటే వానిని కొంచెము తక్కువ వానిగా చేసితివి, మహిమా ప్రభావములతో వానికి కిరీటము ధరింప జేసితివి, నీ చేతి పనుల మీద వానికధికారము అనుగ్రహించితివి, | 7 | Thou madest him a little lower than the angels; thou crownedst him with glory and honour, and didst set him over the works of thy hands: Psa 8:5,6 |
| వాని పాదముల క్రింద సమస్తమును ఉంచితివి. ఆయన సమస్తమును వానికి లోపరచినప్పుడు వానికి లోపరచకుండ దేనిని విడిచిపెట్టలేదు. ప్రస్తుతమందు మనము సమస్తమును వానికి లోపరచబడుట ఇంకను చూడలేదు గాని, | 8 | Thou hast put all things in subjection under his feet. For in that he put all in subjection under him, he left nothing that is not put under him. But now we see not yet all things put under him. Psa 8:6, 1st Cor 15:27, Eph 1:22 |
| దేవుని కృపవలన ఆయన ప్రతి మనుష్యుని కొరకు మరణము అనుభవించునట్లు, దూతలకంటె కొంచెము తక్కువవాడుగా చేయబడిన యేసు మరణము పొందినందున, మహిమా ప్రభావములతో కిరీటము ధరించిన వానిగా ఆయనను చూచుచున్నాము. | 9 | But we see Jesus, who was made a little lower than the angels for the suffering of death, crowned with glory and honour; that he by the grace of God should taste death for every man. |
| ఎవని నిమిత్తము సమస్తమును ఉన్నవో, ఎవనివలన సమస్తమును కలుగుచున్నవో, ఆయన అనేకులైన కుమారులను మహిమకు తెచ్చుచుండగా వారి రక్షణకర్తను శ్రమల ద్వారా సంపూర్ణునిగా చేయుట ఆయనకు తగును. | 10 | For it became him, for whom are all things, and by whom are all things, in bringing many sons unto glory, to make the captain of their salvation perfect through sufferings. |
| పరిశుద్ధ పరచువారికిని పరిశుద్ధ పరచబడువారికిని అందరికి ఒక్కటే మూలము. ఈ హేతువుచేతను వారిని సహోదరులని పిలుచుటకు ఆయన సిగ్గుపడక | 11 | For both he that sanctifieth and they who are sanctified are all of one: for which cause he is not ashamed to call them **brethren**, Matt 12:50, John 14:23, John 15:14 |
| - నీ నామమును నా సహోదరులకు ప్రచురపరతును, సమాజము మధ్య నీ కీర్తిని గానము చేతును అనెను. | 12 | Saying, I will declare thy name unto my brethren, in the midst of the church will I sing praise unto thee. Psa 22:22 |
| మరియు- నేనాయనను నమ్ముకొని యుందును అనియు, - ఇదిగో నేనును దేవుడు నాకిచ్చిన పిల్లలును అనియు చెప్పుచున్నాడు | 13 | And again, **I will** put my trust in him. And again, **Behold** I and the children which God hath given me. 2nd Sam 22:3 Isa 8:18 |
| కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గలవారైనందున ఆ ప్రకారమే మరణము యొక్క బలము గలవానిని, అనగా అపవాదిని మరణముద్వారా నశింప జేయుటకును, జీవితకాలమంతయు | 14 | Forasmuch then as the children are partakers of flesh and blood, he also himself likewise took part of the same; that through death he might **destroy** him that had the power of death, that is, the devil; Gen 3:15, Rom 16:20, 1st John 3:8 |
| మరణభయము చేత దాస్యమునకు లోబడినవారిని విడిపించుటకును, ఆయన కూడ రక్తమాంసములలో పాలివాడాయెను. | 15 | And deliver them who through fear of death were all their lifetime subject to bondage. |
| ఏలయనగా, ఆయన ఎంత మాత్రమును దేవదూతల స్వభావమును ధరించుకొనక, అబ్రాహాము సంతాన స్వభావమును ధరించుకొనియున్నాడు. | 16 | For verily he took not on him the nature of angels; but he took on him the seed of Abraham. |
| కావున ప్రజల పాపములకు పరిహారము కలుగజేయుటకై, దేవుని సంబంధమైన కార్యములలో కనికరమును, నమ్మకమును గల ప్రధానయాజకుడగు నిమిత్తము, అన్ని | 17 | Wherefore in all things it behoved him to be made like unto his brethren, that he might be a **merciful** and faithful high priest in things pertaining to God, to make |

| | | |
|---|---|---|
| విషయములలో ఆయన తన సహోదరుల వంటివాడు కావలసివచ్చెను. | | reconciliation for the sins of the people. Psa 86:15. Psa 111:4. Psa 145:8. Matt 9:36. Matt 14:14. Mark 1:41. Heb 4:15. Heb 5:2 |
| తాను శోధింపబడి శ్రమ పొందెను గనుక శోధింపబడువారికిని సహాయము చేయ గలవాడై యున్నాడు. | **18** | For in that he himself hath suffered being tempted, he is able to succour them that are tempted. |